manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 230 | శనివారం | 22.02.2025



# బంజారా భవన్ నిర్మాణానికి నావంతు కృషి చేస్తా

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామలో బంజారా భవన్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అధ్యక్షత వహించగా పల్లా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బంజారా భవనానికి భూమి ఇప్పించడానికి తనవంతు కృషి చేస్తానని, అలాగే జనగామలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి దాతగా ఇప్పిస్తానని తెలిపారు. ప్రతి తండాలో మంచినీటి సౌకర్యానికి తనవంతు కృషి చేస్తానన్నారు. సమావేశానికి కళాకారుల బృందం అలాగే బంజారా కళాకారుడు ఎస్పీ నాయక్ సోమల దాదా, రాష్ట్ర నాయకులు కూడా అజ్మీర స్వామి నాయక్, సేవాలాల్ జయంతి స్పెషల్



ఆఫీసర్ రూపరాణి, మాజీ కౌన్సిలర్ అనిత, జిల్లా వైద్యులు బాలాజీ నాయక్, శంకర్ నాయక్, జిల్లా నాయకులు కొర్ర కాలురామ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం, జనగామ టౌన్ బానోతు రవి నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలి 2

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





## మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు 3

- వివరాలు వెల్లడించిన వరంగల్ సీపీ



## ప్రసాదాల్లో నాణ్యత పాటించాలి 3

- జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి

General News



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

■ **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్, నిజామాబాద్ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఉపాధ్యాయ శాసన మండలి, అలాగే వరంగల్, ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి ఆయన 24 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల వంటి ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక వసతులను కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి ఏర్పాట్లపై తనిఖీలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అక్కడ సీసీ కెమెరాలు, నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అందే విధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ వివరాలను ప్రకటించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ వీసీలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. మొత్తం 1,002 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. అలాగే ఒక రూట్ కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్ లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అదే విధంగా 17 మంది పీఓలు, 18 మంది ఏపీఓలు, 37 మంది ఓపీఓలు, 18 మంది మైక్రో అబ్జర్వర్లకు విధులు కేటాయించామన్నారు. వీరికి అవసరమైన శిక్షణ కూడా అందించామన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల నుంచి పోలింగ్ పూర్తయిన తర్వాత పటిష్ట భద్రతతో నల్గొండకు తరలిస్తామన్నారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకోసారి నివేదికను అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని అదనపు కలెక్టర్, ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలను రెడీగా ఉండాలి



**జనగామ, మన చౌరాస్తా :** రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్, గ్రామ పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన రాబోయే గ్రామ పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ విధులపై నోడల్ అధికారులు, స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ లతో ముందస్తు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫార్మ్ లను జాగ్రత్తగా పూరించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, సమయానుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు.



## స్టేషన్‌ఘన్‌పూర్‌లో

# బీజేపీ ప్రచారం

**స్టేషన్ ఘనపూర్ , మన చౌరాస్తా :** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయ రామారావు , బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడేటువంటి వ్యక్తి, ఉపాధ్యాయులకు అనుక్షణం వెన్నుదన్నుగా నిలబడేటువంటి వ్యక్తి, బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాజమౌళి గౌడ్ , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి లేగ రామ్మోహన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ , దేవర ఎల్లయ్య , నియోజకవర్గ కన్వీనర్ అంజి రెడ్డి , ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్ , బిజెవైయం జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి , జిల్లా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించాలని వినతి

**హనుమకొండ , మన చౌరాస్తా :** రానున్న రంజాన్ పండగ సందర్భంగా హనుమకొండ ప్రాంతంలో ఉన్న మసీద్ కేంద్రాల వద్ద ప్రభుత్వం నుండి సదుపాయాలు కల్పించాలని కోరుతూ..శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యకు కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అజీజ్ మిర్జా వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అజీజ్ మిర్జా మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీద్ ల వద్ద మైనార్టీల కొరకు చల్లటి తాగునీరు, మసీద్ పరిసరాల్లో పరిశుభ్రత కొరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశామని ఆయన తెలిపారు... సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రంజాన్ మాసంలో మైనార్టీల కొరకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల మైనార్టీ అధ్యక్షుడు అజిజ్ మిర్జా,భాకీ భాయ్, బాబా భాయ్,అజహార్,హాజీ భాయ్, నవీద్, అక్బర్, అయూబ్, షేక్ గౌస్, ఎండి సుభాని, తదితరులు పాల్గొన్నారు.

Local News

# మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలులొంగుబాటు

**వరంగల్ , మన చౌరాస్తా :** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ గొత్తి కొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ... ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించారు. 2022 డిసెంబర్ వరకు ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.




### కారణాలివే..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దానంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని, పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై రూ. 4 లక్షల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

### పాల్పడిన నేరాలు..

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వంజం కేషే నిందితురాలు.

## ఓవర్ లోడ్ వాహనం సీజ్

**జనగామ, మన చౌరాస్తా : ఓవర్ లోడ్ తో వెళుతున్న ఓ వాహనాన్ని ఆర్టీఓ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లా రవాణాధికారి జీవీ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్ జనగామ చౌరాస్తాలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అదే సమయంలో వరి పొట్టు(ఉనుక) ఓవర్లోడుతో వెళుతున్న వాహనాన్ని గుర్తించి అడ్డుకుని సీజ్ చేశారు.**







**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

**సెల్ : 9676400812**



## ప్రసాద తయారీ కేంద్రం సందర్శన

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రసాదాల తయారీలో పరిశుభ్రత, నాణ్యతను తప్పకుండా పాటించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన ఆలయ అధికారులతో కలిసి మహా శివరాత్రి జాతర నేపథ్యంలో తయారవుతున్న ప్రసాదాలను స్వయంగా పరిశీలించారు. తయారీతో పాటు తూకంలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయ ఈవో మోహన్ బాబు, సూపరింటెండెంట్ వెంకటయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని దీక్ష

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణంలోని హైదరాబాద్ బైపాస్ రోడ్డు మీద అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహ దీక్షలు శుక్రవారం 29వ రోజుకు చేరుకున్నాయి. ఐద్వా సంఘం పట్టణ నాయకులు శివరాత్రి హేమలత దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ న్యాయమైన దీక్షలకు ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల బాధలను గుర్తించి జిల్లా కలెక్టర్ స్పందించాలన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో మేడ సుగుణ, పంగ సుజాత, బూడిద భవాని, యాదమ్మ, పరమేశ్వరి ఉన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం




**దేవరుప్పుల , మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భాష అయిన తెలుగు భాష ఉద్యమ కారుడు గిడుగు వెంకట రామమూర్తి, కాళోజీ నారాయణరావు యొక్క గొప్పదనాన్ని , వారు తెలుగు భాష చేసిన కృషి గూర్చి తెలుగు భాష బోధకులు విద్యార్థులకు తెలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా బోధకులు గాదరబోయిన లింగయ్య, పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి కృష్ణ, ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న , ఉపాధ్యాయులు ఎం. రవీందర్ , ఖలీల్ , విద్యార్థులు పాల్గొన్నారు.



# వన్నె తగ్గని త్రిష

అందాల ముద్దుగుమ్మ త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం.ఇక ఒకప్పుడు ఇండస్ట్రీనే షేక్ చేసిన ఈ బ్యూటీ, ఇప్పుడు కూడా అదే అందం, ఛార్మ్ తో వరస సినిమాలు చేస్తూ వావ్ అనిపించుకుంటుంది. చాలా మంది అంటుంటారు, హీరోయిన్స్ కెరీర్ చాలా తక్కువ సమయమే అని కానీ అది నిజం కాదని ప్రూ చేస్తుంది ఈ అమ్మడు. ఇప్పటికీ చాలా మందిహీరోయిన్స్ వస్తూ వెళ్లిపోతున్నారు. కానీ త్రిష మాత్రం అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే అందంతో, చిత్రపరిశ్రమలో తనకంటూ ఓ ట్రెండ్ సెట్ చేసుకుందనే చెప్పాలి. త్రిష తెలుగు, తమిళ లో దాదాపు అందరి స్టార్ హీరోలతో జతకట్టింది. అంతే కాకుండా ఈ బ్యూటీ తన కెరీర్ స్టార్టింగ్ లో వరస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ టాలీవుడ్ నే షేక్ చేసింది. తర్వాత మెల్లిగా కాస్త ఆఫర్స్ తగ్గడంతో కోలీవుడ్, మాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ కూడా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పటి వరకు అందరు స్టార్ హీరోలతో జతకట్టిన ముద్దుగుమ్మల్లో త్రిషే ముందుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగు, తమిళ లో పలు సినిమాల షూటింగ్‌లతో ఫుల్ బిజీగా ఉంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు తాజాగా తన లేటెస్ట్ ఫొటో షూట్ తో కుర్రకారు మతి పొగొట్టింది. మెరూన్ కలర్ మోడ్రన్ డ్రెస్ అదిరిపోయింది . కెరీర్ స్టార్టంగ్ లో ఎలా ఉందో ఇప్పుడు కూడా అదే అందంతో ఈ బ్యూటీ యూత్ ను తెగ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఇప్పటికీ అదే అందం, బ్యూటిఫుల్ త్రిష అంటూ తమ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.